Series : X4YZW

SET ~ 4

రోల్ నం.
Roll No.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

ప్రశ్న-పత్ర కోడ్
Q.P. Code **50**

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు – తెలంగాణ

# TELUGU - TELANGANA

సమయం : *3* గంటలు | మొత్తం మార్కులు : *80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

**నోట్ / NOTE**

(I) ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
Please check that this question paper contains **15** printed pages.

(II) **6** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
Please check that this question paper contains **6** questions.

(III) విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.

(IV) **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.**
**Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.**

(V) ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని కు ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

## General Instructions :

(i) Question paper is divided in **5** Sections.

(ii) It has **6** questions.

(iii) Part – A has **2** questions from **1** to **2**.

(iv) Part – B has **1** question from **3** to **3**.

(v) Part – C has **1** question from **4** to **4**.

(vi) Part – D has **1** question from **5** to **5**.

(vii) Part – E has **1** question from **6** to **6**.

(viii) Attempt questions as per specific instructions.

(ix) Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

(i) ప్రశ్నపత్రంలో **5** విభాగాలున్నాయి.

(ii) ప్రశ్నపత్రంలో మొత్తం **6** ప్రశ్నలున్నాయి.

(iii) విభాగం – A లో **1** నుండి **2** వరకు మొత్తం **2** ప్రశ్నలున్నాయి.

(iv) విభాగం – B లో **3** నుండి **3** వరకు మొత్తం **1** ప్రశ్న వుంది.

(v) విభాగం – C లో **4** నుండి **4** వరకు మొత్తం **1** ప్రశ్న వుంది.

(vi) విభాగం – D లో **5** నుండి **5** వరకు మొత్తం **1** ప్రశ్న వుంది.

(vii) విభాగం – E లో **6** నుండి **6** వరకు మొత్తం **1** ప్రశ్న వుంది.

(viii) ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.

(ix) జవాబు పత్రంలో జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

~

## PART – 'A'

### విభాగం – 'ఎ'

1. క్రింది గద్యాంశాలలో ఒక దానిని ఎన్నుకొని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**5 × 1 = 5**

(A) వేములవాడ చాళుక్య రాజ్యానికి మూలపురుషుడు వినయాదిత్య యుద్ధమల్లుడు. ఈ శాఖకు చెందిన మొదటి నలుగురు పాలకుల రాజకీయ చరిత్ర, వినయాదిత్య యుద్ధమల్లుడి వరకు అస్పష్టంగా ఉంది. వినయాదిత్య యుద్ధమల్లుని గొప్ప విజేతగా అభివర్ణిస్తారు. ఇతడు ధారాశ్రయ జయసింహవర్మ కుమారుడని చరిత్రకారుల అభిప్రాయం. పులకేశి సోదరుడే ఈ వినయాదిత్య యుద్ధమల్లుడని కొందరి వాదన. ఇతడు రాష్ట్రకూట సామ్రాజ్య స్థాపకుడైన దంతిదుర్గుని వద్ద సేనాధిపతిగా చేరి అతని యుద్ధాల్లో పాల్గొన్నాడు. ఇతడు సపాదలక్ష దేశాన్ని (సపాదలక్ష అంటే 1 లక్షా 25 వేల గ్రామాలను కలిగిన రాజ్యం) పాలించాడనీ, ఆ దేశాన్ని మరెవరూ పరిపాలించగలిగి ఉండేవారు కాదనీ, పొదనలో ఓ పెద్ద తైల తటాకంలో తన ఏనుగులన్నింటిని స్నానం చేయించాడని, శత్రుదుర్భేద్యమైన చిత్రకూట దుర్గాన్ని జయించి, దంతిదుర్గుని మెప్పును పొందాడని తెలుస్తుంది. ఇతని సేవలకు మెచ్చిన దంతిదుర్గుడు, బోధన్ (నిజామాబాద్), కరీంనగర్ ప్రాంతాలకు సామంత రాజుగా నియమించాడు. ఇతడు బోధన్ పట్టణాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలించాడు. ఇతనికి గజబలం ఎక్కువగా ఉందని, పంప విక్రమార్జున విజయంలో ఉంది. ఇతడు తురుష్క, యవన, బర్బర, కాశ్మీర, కాంభోజ, మగధ, కళింగ, గాంగ, పల్లవ, పాండ్య, కేరళ ప్రాంతాలను జయించాడు. ఈ రాజ్యాల ప్రభువులు యుద్ధమల్లునికి పాదపూజ చేశారని కొల్లిపర తామ్రశాసనాలు పేర్కొంటున్నాయి.

**ప్రశ్నలు :**

(I) పులకేశి సోదరుడు ఎవరు ?

(A) దంతిదుర్గుడు (B) వినయాదిత్యుడు

(C) జయసింహవర్మ (D) పంపడు

~

(II) యుద్ధమల్లుడు ఎవరిదగ్గర సేనాధిపతిగా చేరాడు ?

(A) దంతిదుర్గుడు (B) జయసింహవర్మ

(C) విక్రమార్జునుడు (D) పులకేశి

(III) వినాయాదిత్యుడు ఎన్ని ప్రాంతాలను జయించాడు ?

(A) తొమ్మిది (B) పది

(C) ఏడు (D) పదకొండు

(IV) వినాయాదిత్యుని వద్ద ఏ బలం ఎక్కువగా ఉందని పంప రాశాడు ?

(A) గజబలం (B) అశ్వబలం

(C) కాల్బలం (D) మనోబలం

(V) తైలం అంటే ఏమిటి ?

(A) తల (B) బలం

(C) నూనె (D) ఏనుగు

**లేదా (OR)**

(B) విమలాదిత్యుడికి భార్యలు ఇద్దరు. వారిలో చోళ చక్రవర్తి రాజరాజు కుమార్తె కుందవ్వ ఒకరు. విమలాదిత్యునికి కుందవ్వ ద్వారా ఒక పుత్రుడు కలిగాడు. విమలాదిత్యునికి మేళిమ మరొక ధర్మపత్ని. ఆమె తెలుగు చోళుల ఇంటి ఆడపడుచు. వీరిలో కుందవ్వకు రాజరాజ నరేంద్రుడు రాజ్యభారాన్ని వహించాడు. కాని, రాజ్యం అతని వశం కాకపోవడం వల్ల మరో నాలుగేళ్లు గడిచిన పిమ్మట అతనికి పట్టాభిషేకం చేసుకోడానికి వీలుకలిగింది. ఇతడు రాజు కావడం ఇతని సవతి తమ్ముడైన విజయాదిత్యునికి ఇష్టం లేదు. అతడు కర్ణాటక చాళుక్య చక్రవర్తి రెండో జయసింహునితో, కళింగ గాంగ రాజైన మధుకామార్ణవునితో స్నేహం చేసుకొని వేంగిని ఆక్రమించుకొన్నాడు. విజయాదిత్యునితో,

~

అతని సహాయులతో ప్రతిఘటించి, యుద్ధం చేసి, తన అధికారాన్ని నిలబెట్టుకోడానికి రాజరాజ నరేంద్రునికి తగిన సామర్థ్యాలు లేకపోవడం వల్ల, అతడు తన పూర్వీకుల మార్గంలో చోళమండలానికి పోయి చోళ చక్రవర్తి సహాయాన్ని అర్థించాడు. అప్పటికి రాజరాజ నరేంద్రుని మాతామహుడైన రాజరాజ చోళుడు అస్తమించడంతో అతని మేనమామ రాజేంద్ర చోళ చక్రవర్తి సామ్రాజ్యాన్ని పాలిస్తున్నాడు. వేంగి తన చేతి నుంచి జారి పరహస్తగతమవడం కంటకప్రాయమై అతణ్ణి బాధింపసాగింది.

**ప్రశ్నలు :**

(I) రాజరాజ నరేంద్రుడి తల్లి ఎవరు ?

(A) విమల (B) మేళిమ

(C) విజయ (D) కుందవ్వ

(II) మేళిమ కుమారుడెవరు ?

(A) చోళుడు (B) విజయాదిత్యుడు

(C) విమలాదిత్యుడు (D) రాజరాజ నరేంద్రుడు

(III) కళింగ గాంగ రాజు ఎవరు ?

(A) రాజేంద్రచోళుడు (B) విజయాదిత్యుడు

(C) మధుకామార్ణవుడు (D) జయసింహుడు

(IV) రాజరాజ నరేంద్రుని మేనమామ ఎవరు ?

(A) ప్రసాదిత్యుడు (B) విమలాదిత్యుడు

(C) వినయాదిత్యుడు (D) రాజేంద్ర చోళుడు

(V) పట్టాభిషేకం అంటే ఏమిటి ?

(A) రాజుకావడం (B) రాజ్యాన్ని కోల్పోవడం

(C) రాజ్యాన్ని ఆక్రమించుకోవడం (D) రాజుగా పదవీ విరమణ పొందడం

~

2. (a) కింది పరిచిత పద్యాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

కోకిలా ! ఓ కోకిలా !

నీకు ఇల్లు లేదు, వాకిలి లేదు

బరువు – బాధ్యతలసలే లేవు

నాలాగా బస్సు కోసం –

ఎదురు చూడాల్సినపని అంతకంటే లేదు !

'ఆకులలములు' మేసుకొంటూ,

హాయిగా ఆడుకొంటూ పాడుకొంటూ,

ఆకాశంలో విహరించే "రాగాల" దొరసానివి !

"చార్‌మినార్" కొమ్ముమీద వాలుతావు,

"నౌబత్ పహాడ్" బొమ్ము మీద కాలూనుతావు

మత విద్వేషాల రక్తం చిందేచోట –

సరిగమల రాగరక్తిమలారబోస్తావు !

"వర్ణ, వర్గ విభేదం" లేని

స్వేచ్ఛాపూరిత "సమతా" విహంగానివి నీవు !

నీ "జాతి సమైక్యత" ను అర్థంచేసుకోలేక,

నీ మధుర వాక్కుల్ని భరించలేక,

ఈ "కాకులు" నిన్ను తరిమికొడతాయి !

మంచి మాటలు ఎవరికి రుచిస్తాయి ?

"పెంచి పోషించే వాళ్లు" చేతనే

దూరం కొట్టబడే అభాగ్యురాలివి !

~

ప్రశ్నలు :

(I) కోకిలకు ఏమి లేవు ?

(A) ఇల్లు వాకిలి (B) బస్సు

(C) పెంచిపోషించేవాళ్ళు (D) మంచిమాటలు

(II) కోకిల ఎలాంటి విహంగం ?

(A) జాతి సమైక్యతా విహంగం (B) సమతా విహంగం

(C) మధుర వాక్కుల విహంగం (D) సరిగమల విహంగం

(III) కోకిలను తరిమి కొట్టింది ఎవరు ?

(A) దొరసానులు (B) విద్వేషకులు

(C) అభాగ్యులు (D) కాకులు

(IV) మత విద్వేషాల రక్తం చిందేచోట కోకిల ఏంచేస్తుంది ?

(A) వర్గవిభేదం చూపిస్తుంది (B) మధురవాక్కులను ఆలపిస్తుంది

(C) సరిగమల ... ఆరబోస్తుంది (D) హాయిగా ఆడుకొంటుంది

(V) కవి కోకిలను ఏమని సంబోధించాడు ?

(A) బాధ్యతలేనిది (B) రక్తంచిందించేది

(C) హాయిగా ఉండేది (D) దొరసాని

(b) కింది పరిచిత గద్యాంశాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

నావుడు నీవు వచ్చినపని యేమని గృధ్ర మడిగెను. పిల్లి యిట్లనియె. 'ఇక్కడ గంగలో నిత్యము స్నానము చేయుచు మాంసాశనము విడిచి బ్రహ్మచారినై చాంద్రాయణవ్రతము చేయుచున్నాఁడును. మిమ్ము ధర్మజ్ఞులని మంచివారని యిచ్చటి పక్షులప్పుడప్పుడు ప్రశంసింపంగా విని బహుదినములనుండి నాకు మీదర్శనము చేయవలెనని కోరిక కలదు. అది యిన్నాళ్లకు ఫలించనది. మీరు విద్యావయోవృద్ధులు. కాఁబట్టి మీవలన ధర్మములు

వినవలెనని సయితము మనసుకలదు. ధర్మజ్ఞులయిన మీరే యిల్లు త్రొక్కుకొని వచ్చినవానిని వధింపను యత్నము చేసితిరి. గృహస్థధర్మమా యిది ! శత్రువున కయినను గృహమునకు వచ్చిన వానికాతిథ్యము చేయవలసినది. ధనము లేని పక్షమునకు మంచిమాటలతోనైన సత్కరింపవలెను. ఉస్సురని యింటికి వచ్చినయతిథి పోరాదు. అది మిక్కిలి పాపమునకు మూలము. అనఁగావిని గద్ద యిట్లనియె. పిల్లులకు మాంసమందు రుచి మిక్కుటము. ఇక్కడ నా పక్షిపిల్లలున్నవి. అందుచేతనే నట్లు చెప్పితిని. అనఁగానే పిల్లి రెండు చెవులు మూసికొని కృష్ణ ! కృష్ణ ! యని యిట్లనియె. ఎంతపాపముచేసి యీపిల్లిజన్మ మెత్తితినో యిదిచాలక యీపాపముసహితము కట్టుకోవలెనా - ? ఎంత మాట వినవలసివచ్చెను. ధర్మశాస్త్రము విని నిష్కాముఁడనై యిప్పుడు చాంద్రాయణ వ్రతము చేయుచున్నాఁడను. నే నిట్టి పాపము చేయుదునా ! పరస్పర విరుద్ధములయిన ధర్మశాస్త్రములు సహిత “మహింసా పరమోధర్మ:” యనుచో నైక్యమతము గలిగియున్నవి. ఏహింసగాని చేయక సర్వభూతములయందు దయాళువులయి వర్తించువారికి స్వర్గము కరస్థము భూతదయ గలవాఁడె సర్వధర్మములు చేసినవాఁడు. అది లేనివాఁడు చేసియుఁ చేయనివాఁడె. కడపటఁ దాను జేసినధర్మములు తనకు సహాయమయి వచ్చునుగాని తక్కినదియేదియు లోకములోనిది తోడరాఁబోదు. తెలియక చెడినకాలము పోనిమ్ము. తెలిసి యింకఁ జెడుదునా? అడవిలో స్వచ్ఛందముగా మొలచిన యేశాకముతో నయిన క్షుధఁ దీర్చుకొని ప్రొద్దుఁబుచ్చవచ్చును. ఈపాడుపొట్టకయి యింటపాపముచేయుట కెవ్వఁడు పాలు పడును ఆహా ! యెంతమాటాడితిరి. అనఁగా గ్రద్దవిని, కోపము చేయకు, క్రొత్తగా రాఁగానే వచ్చిన వారిస్వభావ మేలాగునఁ దెలిసికోవచ్చును? అప్పుడు తెలియక చెప్పినమాట తప్పుగాఁ బట్టఁబోకు. పోయినమాట పోనిమ్ము. నీవు యథేచ్ఛముగా రావచ్చును బోవచ్చును మాకడ నిలువవచ్చును. నీ కొక యడ్డంకి లేదని చెప్పెను. అనంతరము మార్జాలము జరద్గవముతో మిక్కిలి సఖ్యము గలిగి యాతొఱ్ఱలో

~

వాసముచేయుచుండెను. ఇట్లు కొన్ని దినములు కడచినతర్వాత మార్జాలము ప్రతిదినము నడికిరేయి చప్పుడు చేయక వృక్షమెక్కి పక్షి పిల్లలను గొంతు కొఱికితెచ్చి తొఱ్ఱలోఁ బెట్టుకొని తినసాగెను. అక్కడి పక్షులు తమపిల్లలను గానక మిక్కిలి దుఃఖించి యక్కడక్కడ వెదక నారంభించెను. అది యెఱిఁగి పిల్లి తొఱ్ఱవెడలి పాఱిపోయెను. ఆపక్షులు వెదకుచువచ్చి తొఱ్ఱలోఁ దమయెముకలు చూచి యీగద్దయే మనపిల్లలను భక్షించినదని నిశ్చయించి దానిని గోళ్లతో ఱిక్కి చంచువులతోఁ బొడిచి చంపెను.

**ప్రశ్నలు :**

(I) మార్జాలము అంటే ఏమిటి ?

(A) గద్ద (B) పిల్లి

(C) పక్షి (D) పక్షిపిల్ల

(II) గంగలో నిత్యమూ స్నానము చేసేది ఎవరు ?

(A) పక్షులు (B) ధర్మజ్ఞులు

(C) మార్జాలము (D) గృహస్థులు

(III) పక్షిపిల్లలను చంపినదెవరని పక్షులు భావించాయి ?

(A) గద్ద (B) పిల్లి

(C) మనిషి (D) కృష్ణ

(IV) అహింసా పరమో ధర్మ అన్నదెవరు ?

(A) ధర్మజ్ఞులు (B) పక్షులు

(C) శత్రువులు (D) ధర్మశాస్త్రాలు

(V) ఇందులోని సంభాషణ ఎవరెవరి మధ్య సాగినది ?

(A) జరద్గవము – మార్జాలము (B) గృహస్థులు – ధర్మజ్ఞులు

(C) పక్షులు – గద్ద (D) పిల్లి – పక్షిపిల్లలు

~

## PART – 'B'

## విభాగం – 'బి'

3. (a) అలంకారాలు: కింది వాటిలో **ఐదు ప్రశ్నలకు** సమాధానాలను రాయండి. **5 × 1 = 5**

**ప్రశ్నలు :**

(I) కింది వాటిలో ఉపమాలంకారంలో భాగమైనది ఏది ?

(A) కూడా (B) వలె

(C) అవును (D) అలాగే

(II) భీముడు పిడుగులను లాంటి పిడిగుద్దులు గుద్ది దుశ్శాసనుని చంపాడు ?

(A) ఉత్ప్రేక్షాలంకారం (B) రూపకాలంకారం

(C) శ్లేషాలంకారం (D) ఉపమాలంకారం

(III) ఒకే పదంలో రెండు భావాలను పలికించే అలంకారం ఏది ?

(A) శ్లేషాలంకారం (B) ఉపమాలంకారం

(C) రూపకాలంకారం (D) ఉత్ప్రేక్షాలంకారం

(IV) అర్థాంతరన్యాసాలంకారానికి ఉదాహరణ ఏది ?

(A) ఆకాశవీధుల్లో విహరించే హంస మేఘాల తలదన్నే విధంగా ఉన్నది

(B) మహర్షి శాపం ఫలించి అతను రాక్షసుడయ్యాడు, మహాత్ములకు అసాధ్య-మెయ్యది ?

(C) ఆమె ముఖం చంద్రబింబం వలె ఉన్నది

(D) ఆమె కన్నులు తామరలకన్నా మృదువుగా ఉన్నవి

(V) రావణ ఇంద్రజిత్తులు రామలక్ష్మ ణులచేత హతులయ్యారు – ఇది ఏ అలంకారం ?

(A) క్రమాలంకారం (B) ఉపమాలంకారం

(C) శ్లేషాలంకారం (D) రూపకాలంకారం

(VI) ఆ ఊరిలో ఇండ్లు ఆకాశాన్ని తాకేంత ఎత్తు ఉన్నాయి – ఇది ఏ అలంకారం ?

(A) రూపకాలంకారం (B) ఉపమాలంకారం

(C) అతిశయోక్తి (D) అర్థాంతారన్యాసం

(VII) శ్రీరాముడు శివుని విల్లు విరిచెను, వీరులకు సాధ్యంకానిదేది ? – ఇది ఏ అలంకారానికి ఉదాహరణ ?

(A) అర్థాంతరన్యాసం (B) అతిశయోక్తి

(C) ఉపమాలంకారం (D) శ్లేషాలంకారం

(b) ఛందస్సు : క్రింది వాటిలో **ఐదు ప్రశ్నలకు** సమాధానాలను రాయండి. **5 × 1 = 5**

**ప్రశ్నలు :**

(I) నానాదేశ నివాసులైన జనులానందంబు సంధిల్ల సు – ఇది ఏ పద్య పాదం ?

(A) ఉత్పలమాల (B) శార్దూలం

(C) చంపకమాల (D) మత్తేభం

(II) శార్దూలానికి యతిస్థానం ఎన్నవ అక్షరం ?

(A) 13 (B) 12

(C) 11 (D) 10

(III) స భ ర న మ య వ – గణాలు ఏ పద్యపాదంలో ఉంటాయి ?

(A) ఉత్పలమాల (B) సీసం

(C) శార్దూలం (D) మత్తేభం

(IV) పద్నాలగవ అక్షరాన్ని యతిస్థానంగా కలిగిన పద్యం ?

(A) శార్దూలం (B) సీసం

(C) మత్తేభం (D) తేటగీతి

~

(V) కింది వాటిలో ఉపజాతికి చెందిన పద్యం ఏది ?

(A) ఆటవెలది (B) శార్దూలం

(C) చంపకమాల (D) కందం

(VI) సీసపద్యంలో ఉండే గణాలు

(A) నలనగ గణాలు (B) 1 సూర్యగణం, 2 ఇంద్రగణాలు

(C) భరనభభరవ గణాలు (D) 6 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు

(VII) నిను బంధించి రిదేటి వెర్రితల పాండిత్యమ్ము ? శక్యంబె పా – ఇది ఏ పద్యపాదం

(A) చంపకమాల (B) ఉత్పలమాల

(C) మత్తేభం (D) శార్దూలం

## PART – 'C'

## విభాగం – 'సి'

4. (A) **Poetry :**

**పద్యభాగం :**

(a) **ఈ కింద ఇచ్చిన పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 6 = 6**

భరతకులంబు ధర్మమును బాడియు సత్యముఁబొత్తు , బెంపునుం
గరుణయుఁగల్గి యుండు ననగా నుతి గన్నది యందు సద్గుణో
త్తరులరు నీవు నీ యనుగుదమ్ము డు నీ తనయుల్ యశో ధురం
ధర శుభ శీలు రీ సుచరిత క్రమ మిప్పుడు దప్పనేటికిన్

**లేదా (OR)**

~

సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొందలేక చెడఁబాఱి నదైన యవస్థ దక్షులె
వ్వార లుపేక్ష సేసి రది వారల చేటగుఁగాని ధర్మని
స్తారక మయ్యు సత్యశుభ దాయక మయ్యును దైవ ముండెడున్

(b) **కింద ఇచ్చిన ప్రశ్నలలో ఒక దానికి వంద పదాలలో సమాధానం రాయండి.** **1 × 5 = 5**

(i) "భగీరథ ప్రయత్నం" పాఠ్య సారాంశం రాయండి.

(ii) "గంగాప్రవాహాన్ని" కవి ఎలా వర్ణించాడు ?

(c) **కింద ఇచ్చిన ప్రశ్నలలో మూడింటికి ఏక వాక్య సమాధానాలు రాయండి.** **3 × 1 = 3**

(i) కోకిల ఓ కోకిలా అనే కవితను ఎవరు రాశారు ?

(ii) కనపర్తికి ఉన్న బిరుదు ఏమిటి ?

(iii) కోకిల ఎలాంటి ఉత్తేజాన్నిస్తుంది.

(iv) కోకిలను ఎవరు ఆవాహన చేసుకుంటారు ?

(v) ధవళ పారావతం అంటే ఏమిటి ?

(B) **Prose :**

**గద్యభాగం :**

(a) **ఈ కింద ఇచ్చిన ప్రశ్నలలో రెండింటికి వంద పదాలలో సమాధానాలు రాయండి.**

**5 × 2 = 10**

(i) కాకి మృగాన్ని రక్షించిన విధమును తెలియజేయండి.

(ii) సురవరం ప్రతాపరెడ్డి సాహిత్యసేవను తెలుపండి.

(iii) సృజనాత్మకత గురించి రచయిత అభిప్రాయం తెలుపండి.

(iv) ముసలి గద్ద, మార్జాల వృత్తాంతాన్ని రాయండి.

(v) తెలుగు భాషను ఆదరించడంలో సంస్థానాల కృషిని తెలుపండి.

(b) **ఈ కింద ఇచ్చిన ప్రశ్నలలో మూడింటికి ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. 3 × 1 = 3**

(i) మానవునికి మాత్రమే లభించిన అద్వితీయ బహుమానం ఏది ?

(ii) మిస్ఫైల్ మేన్ ఎవరు ?

(iii) అనారోగ్యం గురించి ఆలోచించకు కవిత రాసిందెవరు ?

(iv) సృజనాత్మకత ఎక్కడి నుండి ప్రభవిస్తుంది ?

(c) **ఉపవాచకం: కింద ఇచ్చిన ప్రశ్నలలో ఒకదానికి 120 పదాలలో జవాబు రాయండి.**

**1 × 6 = 6**

(i) ముద్దురామకృష్ణయ్య పాస్‌పోర్టు కథను రాయండి.

(ii) ముద్దురామకృష్ణయ్యగారి సంకల్పం తెలుపండి.

## PART – 'D'

## విభాగం – 'డి'

### సాహిత్య చరిత్ర (History of Literature)

5. ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** 100 పదాలలో సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) అల్లసాని పెద్దన అల్లికజిగిబిగిని గురించి రాయండి ?

(ii) ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర శతకం గురించి రాయండి.

(iii) శ్రీశ్రీ కవిత్వం ఎవరి పక్షాన నిలిచిందో ఉదాహరణ పూర్వకంగా వివరించండి.

(iv) దాశరథి కవిత్వంలో కనిపించే ప్రధానాంశాలేవి ?

## PART – 'E'

### విభాగం – 'ఇ'

6. (a) **ఈ కింది వాటిలో ఒకదానికి సంభాషణలు రాయండి.** **1 × 6 = 6**

(i) మాతృభాష అధ్యయనం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి స్నేహితుల మధ్య సంభాషణను రాయండి ?

(మాతృభాషా పరిచయం, నిర్వచనాలు, ప్రయోజనాలు)

**లేదా (OR)**

(ii) మిత్రుల మధ్య జరిగే సంభాషణగా యుద్ధనిరోధాన్ని గురించి రాయండి.

(యుద్ధం, యుద్ధం వలన కలిగే నష్టాలు, నిరోధన మార్గాలు)

(b) **ఈ కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోకి అనువదించండి.** **1 × 6 = 6**

The rainy season, a vital component of India's meteorological pattern, arrives with a refreshing change. Lasting from June to September, it's marked by widespread showers that quench the land's thirst after the sweltering heat of summer. The monsoon's onset is often anticipated with great eagerness, as it brings not only relief but also a sense of renewal to the environment. As the first raindrops touch the earth, a unique fragrance fills the air, blending the scent of wet soil with the promise of new beginnings. The downpour brings with it a cascade of benefits. Agricultural communities rejoice as the rains enable them to plant crops that will eventually feed the nation. Rivers, lakes and reservoirs witness a significant rise in water levels, rejuvenating these vital water sources.

~